
మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఫిరాయింపుల నిరోధక చట్టం సమీక్షకు కమిటీ

మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ నేతృత్వంలో ఏర్పాటు

› 7


సోమవారం MONDAY 29.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 214 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

సోమవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-09. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: చవితి పూర్తి. నక్షత్రం: పూర్వఫల్గుణి సాయంత్రం 6-47 వరకు. వర్జ్యం: రాత్రి 3-06 నుంచి తెల్లవారుజామున 4-55 వరకు. రాహుకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-51 నుంచి పగలు 1-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-07 నుంచి పగలు 3-52 వరకు. అమృతకాలం: ఉదయం 11-43 నుంచి పగలు 1-32 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-10 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• హార్లీ హార్డ్‌వర్క్



తొలి రెండు రోజులు కనీసం పోటీలో కూడా లేని ఇంగ్లండ్.. అద్వితీయ పోరాటంతో అద్భుత విజయం సాధించింది. తొలిటెస్టులో ఇంగ్లండ్ చేతిలో భారత్‌కు భంగపాటు తప్పలేదు. రెండో ఇన్నింగ్స్‌లో తన బౌలింగ్‌తో అదరగొట్టిన హార్లీ .. ఏడు వికెట్లతో భారత్‌పై చెలరేగిపోయాడు. › 14

# తొక్కేస్తామన్నోళ్లే పత్తాలేరు!

## 3 ఫీట్లు లేనోడు బీఆర్‌ఎస్‌ను వందఫీట్ల లోతులో పాతరేస్తడా?

- **రేవంత్‌ది మేనేజ్‌మెంట్ కోటా ముఖ్యమంత్రి పదవి**
- **కేసీఆరే లేకుంటే ఆయనకు సీఎం పదవి ఎక్కడిది?**
- **చార్ సౌ బీస్ హామీలిచ్చి అధికారంలోకి కాంగ్రెస్**
- **మార్పు కోరుకున్నోళ్లు నేడు నెత్తికొట్టుకుంటున్నరు**
- **ప్రాజెక్టుల్లో అవినీతి జరిగితే విచారణ జరపండి**
- **రైతుభరోసా ఇవ్వకుంటే చీల్చి చెండాడుతం: కేటీఆర్**
- **సిరిసిల్ల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం**



*కేసీఆర్‌ను తొక్కుతం, బీఆర్‌ఎస్‌ను బొంద పెడతం, గులాబీ జెండా కనబడకుండా జేస్తం అని రేవంత్ చాలా మాట్లాడుతున్నడు. ఒక్కటే చెప్తున్న. రేవంత్.. గతంలో నీలెక్క నీ గురువులు, పెద్ద పెద్ద తీస్‌మార్‌ఖాన్లు పిచ్చిమాటలు, ప్రగల్భాలు మాట్లాడిన్రు. వాళ్లంతా పత్తాలేకుండా పోయిండ్రు. నీతోనేమైతది. -కేటీఆర్* › 2

# రాడార్‌పై రణమే!





## జాతీయస్థాయి ఉద్యమానికి కదిలిన ప్రజాసంఘాలు, పార్టీలు

### అడవుల రక్షణకు సుప్రీంకోర్టుకు వెళ్తాం: పరిరక్షణ సమితి



### 12 రాష్ట్రాలు ఒప్పుకోలేదు

దామగుండం లాంటి ప్రదేశాలు దేశంలో చాలా ఉన్నా.. ఇక్కడే నేవీ రాడార్ ఏర్పాటు చేయడం సముచితం కాదు. నేవీ రాడార్ ఏర్పాటును 12 రాష్ట్రాలు వ్యతిరేకించాయి. దామగుండం అడవిలో ఏర్పాటు చేస్తే 7 కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామాలను ఖాళీ చేయాల్సి వస్తుంది. 27 కిలోమీటర్ల మేర రహదారిని ఏర్పాటు చేసే ఈ ప్రదేశంలో మూసీ, కాగ్నా మరో రెండు నదులు కలుస్తాయి. వీటి ఉనికికే ముప్పు వాటిల్లుతుంది. జంతువులు, పక్షులు, ప్రజలు రేడియేషన్ ప్రభావానికి గురవుతాయి.

*- మురళీధర్ దేశ్‌పాండే, దామగుండం అటవీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు*



దామగుండం అడవుల్లో నేవీ రాడార్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన చర్చావేదికలో పాల్గొన్న పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాల సభ్యులు, రాజకీయ పక్షాల నేతలు

- దామగుండం అడవి రక్షణకు సుప్రీంకు వెళ్తాం
- పది రోజుల్లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం
- ప్రకృతి విధ్వంసంపై ఎన్జీటీని ఆశ్రయిస్తాం
- చర్చా వేదికలో పరిరక్షణ సమితి స్పష్టీకరణ
- భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ఖరారు
- కలెక్టరేట్ ముట్టడి.. జిల్లా బంద్‌పైనా చర్చ

వికారాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో వీఎల్‌ఎఫ్ రాడార్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమం కదిలింది. నాలుగు నదులకు పుట్టినిల్లు అయిన దామగుండంలో రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయొద్దని ప్రజాసంఘాలు, మేధావులు, పార్టీల నాయకులు, అధ్యాపకులు, ప్రకృతి ప్రేమికులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. తమ ప్రాంత భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే రాడార్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పార్టీలకతీతంగా పోరాడుదామని › 3వ పేజీలో

## పంచభూతాలే పంచప్రాణాలు!

### పర్యావరణ పునరుజ్జీవంతోనే ఆరోగ్యం

- **పర్యావరణం పునరుద్ధరిస్తే హృద్రోగాలు 29%, క్యాన్సర్లు 21% తగ్గే అవకాశం**
- **40 శాతం రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట**
- **వ్యక్తిగత, ప్రభుత్వ 'ఆరోగ్య'బడ్జెట్ ఆదా**
- **ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక** › 3



## బీహార్ సీఎంగా తొమ్మిదోసారి..

- ప్రమాణం చేసిన నితీశ్
- 'ఇండియా'ను వీడి మళ్లీ ఎన్డీయేలో చేరిక
- బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు
- డిప్యూటీ సీఎంలుగా ఇద్దరు బీజేపీ నేతలు
- నితీశ్‌ను ఊసరవెల్లితో పోల్చిన కాంగ్రెస్ › 7




## ఇరాన్‌లో 9 మంది పాకిస్థానీల హత్య

- కాల్చిచంపిన దుండగులు
- సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పాక్ డిమాండ్
- ఇరు దేశాల మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు › 7

## 'స్టాఫ్‌నర్స్' ఫలితాలు విడుదల

- 7,094 పోస్టులకు అభ్యర్థుల ఎంపిక పూర్తి › 11
- 31న నియామక పత్రాలు





# నెర్రెలుబారిన మాగాణం

## ప్రాజెక్టుల నీళ్లందక రైతుల తండ్లాట.. బావుల పూడిక తీసే క్రేన్లకు గిరాకీ

- పదేండ్ల నాటి పరిస్థితులు పునరావృతం
- బావుల్లో పూడిక తీసుకుంటున్న రైతులు
- నారాయణపూర్ ఆయకట్టుకు నీటి కటకట
- ఎల్లంపల్లి నీళ్లు రాక 6 మండలాల్లో 27వేల ఎకరాల సాగు ప్రశ్నార్థకం › 3





*అన్నదాతకు నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ప్రాజెక్టుల నీళ్లు రాక, బావుల్లో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. బావుల్లో పూడిక తీసేందుకు మునుపటిలా క్రేన్లను ఆశ్రయిస్తున్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కుర్మపల్లి నీళ్ల కష్టాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇక్కడ భూగర్భ జలాలు ఎండిపోవడంతో రైతులు మళ్లీ భగీరథ ప్రయత్నాలు మొదలుపెట్టారు.*



**• కాంగ్రెసోళ్ల మాటలిని బోర్లవడ్డం**

ఇప్పుడున్న ఎమ్మెల్యే మా కుర్మపల్లికి అచ్చి నీళ్లు ఇత్త అని చెప్పిండు. నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ఎటుగాకుంట చేసిండు. నార్లకు ముంచిండు. రైతుబంధు అన్నడు. 4 వేల పింఛను అన్నడు. మొత్తం డూబిలికేట్ జేసిండు. ఏ రాజ్యాన ఉంటడో తెలువది. ఫోన్‌జేత్తె లావట్టడు. కాంగ్రెసోళ్ల మాటలు విని బోర్లవడ్డం. నారాయణపూర్ రిజర్వాయర్ నీళ్లు ఎక్కడ పోయినయో చెప్పాలె. రెండు మడులు ఏసుకుంటె నీళ్లు లేక ఎండిపాయే. - **ఇరుమల్ల భూదమ్మ, కుర్మపల్లి**

# యూపీకి మన ఫార్మా!



- భారీ ప్రోత్సాహకాలతో కంపెనీలకు యోగి సర్కార్ వల
- యూపీతో 70కిపైగా ఫార్మా సంస్థల సంప్రదింపులు
- ఆ రాష్ట్రమే బెటర్ చాయిస్ అంటున్న పరిశ్రమ వర్గాలు
- మన ఫార్మాసిటీపై స్పష్టత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- రద్దు చేస్తామంటూ, ఫార్మా విలేజిలంటూ గందరగోళం

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకు గడ్డుకాలం ఎదురయ్యేలా ఉన్నది. రాష్ట్రంలోని ప్రతిపాదిత ఫార్మాసిటీపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడం, ఫార్మా, లైఫ్‌సైన్సెస్ రంగాల కోసం ఉత్తరప్రదేశ్‌లోని లలిత్‌పూర్‌లో ప్రత్యేకంగా ఓ ఇండస్ట్రియల్ పార్క్‌ను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా పరిశ్రమలకు రాయితీలను ప్రకటించడం ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. యూపీ ప్రభుత్వం ఇటీవల లక్నోలో పెట్టుబడుల సదస్సు నిర్వహించడంతో రిలయెన్స్, అదానీ గ్రూపులు సహా పలు కంపెనీలు ఆ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన ఓ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఈ నెల 18న తెలంగాణలోని ఫార్మా, లైఫ్‌సైన్సెస్ కంపెనీలతో › 11వ పేజీలో



## రిజర్వేషన్ పోస్టులు ఓపెన్‌కు!

- **వర్సిటీల్లో ఖాళీల భర్తీకి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు లేకుంటే కోటా ఓపెన్‌గా మార్పు**
- **యూజీసీ ప్రతిపాదనపై తీవ్ర విమర్శలు**
- **ఇది రిజర్వేషన్లను ఎత్తేసే కుట్ర: కాంగ్రెస్**
- **పోస్టులు డీ రిజర్వ్ చేయడమంటూ ఉండదు**
- **వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ వివరణ**

› 7



# కులగణనపై గందరగోళం

- తుదిదశలో బీసీ కమిషన్ నివేదిక
- కులగణన నిర్ణయంతో మళ్లీ మొదటికి
- ఆగస్టు వరకు కమిషన్ కాలపరిమితి
- కొత్త మార్గదర్శకాలా? కొత్త కమిషనా?
- బీహార్ తరహాలో 'న్యాయ' చిక్కులెన్నో
- సుప్రీంకోర్టు ట్రిపుల్ టీ ప్రకారం పోతేనే బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణకు చట్టబద్ధత

*రాష్ట్రంలో కులగణన నిర్వహించి, బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఈ మేరకు ప్రకటించింది. రాష్ట్రంలో త్వరలోనే కులగణన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించారు.*

*బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమశాఖలతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ అంశంపై చర్చించారు. కులగణన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతవరకు బాగానే ఉన్నా కులగణన ఎలా నిర్వహిస్తారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు న్యాయపరమైన చిక్కులు, మరోవైపు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అందుకు అడ్డంకిగా నిలిచే ప్రమాదం ఉన్నట్టు తెలుస్తున్నది.*

హైదరాబాద్, జనవరి 28 (నమస్తే తెలంగాణ): జనాభా గణన చట్టం-1948 ప్రకారం జనాభా గణన, కులగణన చేపట్టే అధికారం కేంద్రప్రభుత్వానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండదు. వాటిని అమలు చేసే అవకాశం కూడా లేదు. ఇటీవల బీహార్ రాష్ట్ర సర్కారు నిర్వహించిన కులగణన కోర్టుకెక్కింది. బీహార్ ప్రభుత్వం కులగణన నిర్వహించి ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల లెక్కలు తీసింది. అందుకు అనుగుణంగా రిజర్వేషన్లను 65 శాతానికి పెంచింది. ఈడబ్ల్యూఎస్ కోటా కలుపుకుంటే ఆ రిజర్వేషన్లు 75 శాతానికి పెరిగాయి. ఇది సుప్రీంకోర్టు గతంలో విధించిన 50 శాతం కోటా పరిమితిని మించిపోయింది. మరోవైపు బీహార్ ప్రభుత్వం నిర్వహించిన కులగణననే చెల్లుబాటు కాదని, ఆ అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి లేవని అనేకమంది పాట్నా హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో రిజర్వేషన్ల అమలు పెండింగ్‌లో ఉన్నది. ఇదిలా ఉంటే తెలంగాణ ఏర్పాటు › 10వ పేజీలో